జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

బుధవారం | 4 | మార్చి | 2026 ◆ పేజీలు : 3


## రామప్ప దేవాలయం మూసివేత



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని మంగళవారం చంద్రగ్రహణం కారణంగా ఆరాధన,నివేదన అనంతరం ఉదయం 9 గంటలకు రామప్ప ఆలయం (బంధనం) ముసివేశారు. భక్తుల సౌకర్యార్థం రేపు అనగా(బుధవారం) ఉ.8.30 తర్వాత సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి బిల్లా శ్రీనివాస్ పూజారులు హరీష్ శర్మ,ఉమాశంకర్ లు తెలిపారు.



# ప్రభుత్వ ఆలోచనలు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయండి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హనుమకొండ మార్చి 03 (ప్రజాజ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన జోగులాంబ గద్వాల, కరీంనగర్,రాజన్నసిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ తదితర జిల్లా కలెక్టర్లు మంగళవారం నాడు సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గడిచిన రెండు సంవత్సరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ఈ సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి చేర్చవలసిన బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు ప్రజల అవసరాలను అర్థం చేసుకొని పని చేయాలని కలెక్టర్లకు దిశ నిర్దేశం చేశారు. ఐఏఎస్ అధికారుల కెరీర్లో

మిగతా 2 లో...




## ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

**జంతు రక్షణ మన బాధ్యత**

**అవగాహన ర్యాలీ నిర్వహించిన అధికారులు**

**వెంకటాపురం, మార్చి 3 (ప్రజాజ్యోతి ):** ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మంగళవారం ఎఫ్.డి.ఓ ఆదేశాల మేరకు అటవీశాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..వన్యప్రాణులు పర్యావరణ సమతుల్యానికి ముఖ్యమని,అక్రమ జంతు వేటను అరికట్టాలని పిలుపునిచ్చారు.ప్రకృతిలో జీవవైవిద్యాన్ని కాపాడడం అరుదైన జంతువులు,పక్షులను రక్షించడం మన అందరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి ద్వాలియా, అటవీశాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## సిఎంతో కలెక్టర్ల సమీక్షలో పాల్గొన్న ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు చేపట్టనున్న ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై హైదరాబాద్ లోని సచివాలయంలో మంగళవారం ఉన్నతాధికారులు,జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని,గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలని,ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు,సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల




ఉచిత విద్యుత్ లబ్ధిదారుల అభిప్రాయాలను

మిగతా 2 లో...

## ఘనంగా హోలీ పండుగ వేడుకలు

**మల్హార్, మార్చి 03 ప్రజాజ్యోతి :** మండల వ్యాప్తంగా మంగళవారం హోలీ పండుగ సంబరాలను ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, యువత రంగుల పండుగ హోలీని ఘనంగా జరుపుకున్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో యువత పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో జరుపుకొని స్నేహితులు బంధువులు పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు . మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ హోలీ పండుగ ప్రజలందరి కుటుంబాల్లో ఆనందోత్సవాలు నింపాలని ఆకాంక్షించారు.





## ప్రభుత్వ ఆలోచనలు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయండి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని అన్నారు.ప్రజలతో మమేకం కావాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు.ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని, జిల్లాల్లో పని చేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజాకేంద్రంగా పాలన సాగాలని , ప్రజలకు మేలు చేసే పనులనే జిల్లా పాలకులుగా చేపట్టాలని సూచించారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలుచేసి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఒక టీమ్ లాగా అధికార యంత్రాంగం పని చేయాలన్నారు.

## సిఎంతో కలెక్టర్ల సమీక్షలో పాల్గొన్న ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు.విద్యావ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలని,తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.99 రోజుల ప్రోగ్రాంలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని అన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ, 03 మార్చి (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ మంగళవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్రరెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ను అందజేశారు.మంత్రి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు.

## ఘనంగా హోలీ పర్వదిన వేడుకలు





**రాయపర్తి మార్చి 3 ప్రజా జ్యోతి**రంగులు చల్లుకొని పిల్లా ,పాపలు ఆడ ,మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించు కున్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని వివిధ గ్రామాలలో రంగుల పండుగ హోలీ పర్వదినాన్ని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సద్విని రెడ్డి ఆదేశాల మేరకు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజలు నిర్వహించారు. సందర్భంగా రాయపర్తి,మైలరం గ్రామం చక్రు తండాలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు,స్థానిక నాయకులతో కలిసి హోలీ వేడుకనూ పురస్కరించుకొని రాయపర్తి మండల ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.ఈ వేడుకల్లోమైలరం గ్రామ సర్పంచ్ చిర్ర వేణు,మండల యూత్ అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్ గౌడ్,వార్డు మెంబెర్స్ గుగులోత్ వెంకన్న,బాధవత్ సుశీల–ఈశ్వర్,మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్ మండల ముఖ్య నాయకులు లక్ పతి,రవి,శేఖర్,బక్కతట్ల శివరాజ్,ప్రవీణ్,నవీన్,శేఖర్ స్థానిక యువకులు మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్ని రంగులు చల్లుకున్నారు.

# నాగులమ్మ ఆలయంలో ఘనంగా మండె మెలిగే పండగ

- **ఆదివాసీ పూజారుల ప్రత్యేక పూజలు**







**మంగపేట మార్చి 03 ప్రజాజ్యోతి** మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లక్ష్మీ నర్సాపూర్ గ్రామం నాగులమ్మ జాతర మొదటి రోజున మండె మెలిగే పండగను ఆదివాసీ పూజారులు వడ్డెలు మంగళవారం తెల్లవారుజామున (తెల్లవారితే బుధవారం) ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా ఉదయం నాగులమ్మ ఆలయానికి ముందు తోరణ స్తంభాలను నిలిపి, పసుపు కుంకుమలతో అలంకరించిన గడపను ప్రతిష్టించారు. అనంతరం వేప మండలు, మామిడి మండలతో కట్టిన దండను పూజారులు వడ్డెలు మరియు ఆదివాసీ ఉపాద్యాయ సంఘ నాయకులతో కలిసి తోరణాన్ని కట్టారు. గోదావరి జలాలతో శుద్ధి చేసిన నాగులమ్మకు చెందిన అ డారాల ను( కుండ లు) ప సుపు కుంకుమతో అలంకరించి ధూపం వేసి పూజలు చేసారు.అనంతరం నాగులమ్మ అమ్మవారికి చెందిన డాలు గుడ్డలకు ప్రత్యేక పూజలు చేసి వాటిని డోలు వాయిద్యాల నడుమ ఆడించారు.మంగళవారం సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా అమ్మవారి గర్భాలయం మధ్యాహ్నం 12:30 గంటలకు మూసి తిరిగి రాత్రి 8:30గంటలకు ఆలయ శుద్ధి అనంతరం తెరిచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి, ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్ ఆధ్వర్యంలో పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, చౌళం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్, మూయబోయిన శివ, తుర్స చిన్నబ్బాయి, కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు కొండ చెంచయ్య, మద్దెల అంజయ్య, గొప్ప సమ్మారావు, జబ్బ రవి, గుండం పురుషోత్తం, చౌలం కృష్ణమూర్తి, కొమరం అశోక్, బొగ్గం సర్వేశం, వాసం సారంగపాణి, పోదెం మల్లికార్జున రావు, కొమరం రామనాథం, కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**ఆత్మకూరు, మార్చి 03 (ప్రజాజ్యోతి):**ఆత్మకూరు మండలంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. యువత, మహిళలు, చిన్నారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని రంగులు చల్లుకొని హోలీ సంబరాలు చేసుకున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో 5వ వార్డు మెంబర్ తనుగుల సునీత ఆధ్వర్యంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ వేడుకలు నిర్వహించారు. రంగులు చల్లుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## హేమాచల దేవాలయం మూసివేత



**మంగపేట మార్చి 03 ప్రజాజ్యోతి** మండలంలోని రెండవ యాధగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమచల శ్రీ లక్షి నరసింహ స్వామి దేవస్తానం మంగళవారం చంద్రగ్రహణం కారణంగా ఆరాధన, నివేదన అనంతరం ఉదయం 8.30గంటలకు ఆలయం(బంధనం)మిసివేశారు.భక్తుల సౌకర్యార్థం రేపు అనగా(బుధవారం) ఉ.8.30 తర్వాత సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.మహేష్ తెలిపారు.

## హోలీ సంబురాలు



**మంగపేట మార్చి 03 ప్రజా జ్యోతి:** మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండల వ్యాప్తంగా ఆనందోత్సవాల నడుమ రంగుల కేళి రంగేలి హోలీ పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కొంత మంది యువకులు టీంగా ఏర్పడి రంగులు చల్లుకుంటూ రోడ్లపై తిరుగుతూ వచ్చే పోయే వారిపై రంగుల చల్లి హోలీ పండుగ సందడి చేశారు.

## మ్మాల జాతర వరంగల్ - నర్సంపేట మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు

**చెన్నారావుపేట మార్చి 03 (ప్రజా జ్యోతి)**కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరను పురస్కరించుకుని వరంగల్ – నర్సంపేట ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా గీసుకొండ పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4:00 గంటల నుండి బుధవారం రాత్రి వరకు ఈ నిబంధనలు అమలులో ఉంటాయని పోలీసులు తెలిపారు.

**వరంగల్ నుండి నర్సంపేట వెళ్లే వాహనాలు:**మచ్చాపూర్, పల్లరిగూడ, మొండ్రాయి, కొత్తపల్లి, ఉప్పరపల్లి, కోనాపురం, చెన్నారావుపేట గ్రామాల మీదుగా నర్సంపేటకు చెరనున్నట్లు తెలిపారు.

**నర్సంపేట నుండి వరంగల్ వచ్చే వాహనాలు:** గిర్నిబావి, నాచనపల్లి, లక్ష్మీపురం, ఎల్కుర్తి మరియు మచ్చాపూర్ మీదుగా వరంగల్ వెళ్తాయని చెప్పారు. ప్రయాణికులు,వాహనదారులు ఈ మార్పును గమనించి పోలీసులకు సహకరించాలని, ఎటువంటి ఆటంకాలు లేకుండా తమ ప్రయాణాన్ని సాగించాలని గీసుకొండ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా హోలీ పండుగ వేడుకలు



**మల్హార్, మార్చి 03 ప్రజాజ్యోతి :**మండల వ్యాప్తంగా మంగళవారం హోలీ పండుగ సంబరాలను ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, యువత రంగుల పండుగ హోలీని ఘనంగా జరుపుకున్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో యువత పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో జరుపుకొని స్నేహితులు బంధువులు పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు . మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ హోలీ పండుగ ప్రజలందరి కుటుంబాల్లో ఆనందోత్సవాలు నింపాలని ఆకాంక్షించారు.

# బొగ్గు లారీలతో నరకయాతన పడుతున్నాం





- **లారీలు అడ్డుకుని నిరసన తెలిపిన మల్లారం గ్రామస్తులు**

**మల్హర్, మార్చి 03 ప్రజాజ్యోతి** మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీ నుంచి చెల్పూర్ కెటిపిపి కి బొగ్గు తరలిస్తున్న లారీల వల్ల నరకయాతన పడుతున్నామని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని దబ్బగట్టు లో గ్రామస్తులు మంగళవారం లారీలు అడ్డుకుని రోడ్డు పై బైఠాయించి నిరసన ఆందోళన తెలిపారు. బొగ్గు లారీలు ఓవర్ లోడింగ్ వల్ల రోడ్డు ద్వసం అవుతున్నాయని దుమ్ము దూలీతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం అడ్డు అదుపు లేకుండా లారీలు ఓవర్ స్పీడ్ గా వెల్తుండడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పశువులు మృత్యువాత పడుతున్నట్లు ఆరోపించారు. దుమ్ము దూలీతో తమ పంటలు సైతం నాశనం అవుతున్నాయని ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్లారం ఉప సర్పంచ్ అవిర్నేని పురుషోత్తం రావు, వార్డు సభ్యులు బోగే సదానందం, దేవేందర్, పుల్లె రమేష్, అవిర్నేని సంపత్ రావు, పెర్క సురేష్, మడుగురి నాగరాజు, మానుక శ్రీను, సంపత్ రావు, గోపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు దేవాలయానికి నూనె క్యాన్ల వితరణ



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 03:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల దేవాలయానికి గణపురం మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు పెరుమాండ్ల విష్ణువర్ధన్ గౌడ్ , రజిత దంపతులు రూ .8 వేలతో నూనె క్యాన్లను మంగళవారం ఆలయానికి అందజేశారు. విష్ణువర్ధన్ తల్లి సాంబ లక్ష్మి స్వామివారికి పూజలు చేసిన అనంతరం ఆలయానికి నూనె కాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళు ఆలయానికి నూనె క్యాన్లను అందజేసిన విష్ణువర్ధన్ గౌడ్, రజిత దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఉపాధి హామీ కూలీలతో హోలీ సంబరాలు



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 03** గణపురం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో మంగళవారం హోలీ సంబరాలను సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కుమ్మరి కుంటలో చేపల కుంట పనులు జరుగుతుండగా అదే ప్రదేశంలో ఉపాధి కూలీలు సర్పంచ్ తో మమేకమై సంబరాలు జరుపుకున్నారు. కులాలకు అతీతంగా ముస్లింలు. సైతం హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. అంతేకాక గణపురం మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో పోలీస్ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## పాత రోడ్డుకు కొత్త బిల్లులు..?

- **పెద్ద లీడర్ల మాయాజాలంతో నిధులు కాజేసే ప్రయత్నాలు!**

**ఖానాపురం /మార్చి 3(ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం పెద్దమ్మ గడ్డలో గ్రామపంచాయతీ నిధుల మంజూరులో అక్రమాలకు తెర తీసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. 2013లో కేంద్ర నిధులతో నిర్మాణమైన సిసి రోడ్డు పనులను, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్రమంగా బిల్లుల మంజూరుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పించడం కోసం ప్రభుత్వ నిధులు సరిపోకపోవడంతో పలుచోట్ల అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటైన రహదారులను, నిర్భయంగా నకిలీ పనుల ఆధారాలు సృష్టించి మరో మారు లబ్ధి పొందడానికి పలువురు ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు స్పందించి నిధుల మంజూరులో అవినీతి జరగక ముందే అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా కోట గుళ్ళు ఆలయం మూసివేత





**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 03** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల ఆలయాన్ని చంద్ర గ్రహణం(లునర్ ఎక్లిప్స్ ) కారణంగా మంగళవారం ఉదయం మూసివేశారు. ఉదయం ఆలయ అర్చకులు స్వామి వారికి అభిషేకం, అర్చన, హారతి నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు ప్రధాన ఆలయంతో పాటు ఆలయ ప్రాంగణంలోని నంది, గణపతులను వస్త్రాలతో కప్పివేశారు. తిరిగి బుధవారం ఉదయం సంప్రదాయబద్ధంగా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఉదయం 6.30 గంటల నుండి భక్తులకు దర్శనం యధావిధిగా ఉంటుందని ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు తెలిపారు.

## ఘనంగా హోలీ పండుగ వేడుకలు



**తరిగొప్పుల , మార్చి 03 ప్రజాజ్యోతి :** మండల వ్యాప్తంగా మంగళవారం హోలీ పండుగను ప్రజలు అత్యంత ఉత్సాహంతో, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గ్రామాలు రంగుల హరివిల్లు లా మారి, యువతతో పాటు పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. స్నేహితులు, బంధువులు పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ సందడి చేశారు. పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కలిసి హోలీ వేడుకల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది.తరిగొప్పుల గ్రామంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి ఆయన ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, "హోలీ అనేది కేవలం రంగుల పండుగ మాత్రమే కాదు, మనసులను కలిపే పండుగ. చెడు పై మంచి సాధించిన విజయానికి ఇది ప్రతీక. గ్రామ ప్రజలంతా ఐక్యంగా, స్నేహభావంతో జీవించాలని ఈ హోలీ సందేశం ఇస్తుంది. ప్రతి ఇంట్లో ఆనందం, సుఖశాంతులు నెలకొనాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని కూడా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, మాశెట్టి శ్రీనివాస్, టక్కలపల్లి రాజు, బస్సా యాదగిరి, ఏడెల్లి శ్రీనివాసు రెడ్డి, బత్తిని సూరి, తాళ్లపల్లి రాజేశ్వర్, సుంకరి యాదగిరి యూవకులు తదితరులు పాల్గొన్నారు.హోలీ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం నింపాలని నాయకులు ఆకాంక్షించారు

## ముఖ్యమంత్రితో కలెక్టర్ల సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 03 (ప్రజాజ్యోతి):** మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు చేపట్టనున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సచివాలయంలో మంగళవారం ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## రైతులకు సమస్యలు ఉంటే నాకేంటి,

**శాయంపేట మార్చి 3 ప్రజా జ్యోతి :** రైతులకు యాసంగి సీజన్లో పంట పొలాలకు నీరు ఎక్కువగా అవసరం ఉంటుంది. రైతుల బోరు బావులు దగ్గర ఉన్న చెరువులు నుండి వచ్చే నీరు పంట పొలాలకు సరిపోదు. ఈ వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటడం సహజం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం కొన్ని నిలువ ఉన్న జలాశయాల నుండి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు విడుదల చేస్తారు. ఆ నీటిని రైతులు వినియోగించుకొని పంట పొలాలను కాపాడుకోవడానికి సర్వత్ర ప్రయత్నం చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలో ఎస్సారెస్పీ కెనాల్ కాలువ ద్వారా ప్రభుత్వం నీటిని గత మూడు రోజుల నుండి విడుదల చేస్తోంది. మండలంలోని శాయంపేట ఆరేపల్లి గోవిందపూర్ మైలారం పత్తిపాక గ్రామాల్లోని రైతులు ఈ నీటితో రైతులు తమ పంట పొలాలకు వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భంలో కొత్తగా వేస్తున్న రోడ్డు వెడల్పు ప్రక్షాళనలో ఉరుగొండ సమీప కాలువలో సంబంధిత కాంట్రాక్టర్ కాలువను బ్లాక్ చేసి పైపులైను వేయడం జరిగింది. ఆ పనులు పూర్తి అయినవి. అయినప్పటికీ రిపేరుకు సంబంధించిన కాలువకు అడ్డంగా ఉన్న పైపులైను తీసివేయలేదు. దానివల్ల కాలువ ద్వారా వస్తున్న నీరు సమీప కాలువలను చేరుకోలేక రైతుల పంట పొలాలకు అందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో సంబంధిత డి ఈ వేణుగోపాల్ రైతులు నిలదీసి అడగడంతో కాసేపు వారితో కాలువను క్లియర్ చేస్తున్నట్టు నటించి ఇంటికి వెళ్లిపోయాడు. పరకాల ఆర్డిఓ ఎస్సారెస్పీ డి ఈ కి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరినప్పటికీ పట్టించుకోకుండా ఇంటికి వెళ్లి సేద తీరుతున్నాడు. దీనికి సంబంధించి రైతుల పక్షాన నవ తెలంగాణ రిపోర్టర్ డిఇకి ఫోన్ చేసి పరిస్థితి సద్దుమనగలేదు అని అడగగా నేను ఇప్పుడే ఇంటికి వచ్చాను సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్ కు చెప్పాను అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ ఫోను కట్ చేయడం జరిగింది.